విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం : సరూర్ నగర్, చిత్ర లేఅవుట్, కమల నగర్, నేతాజీ నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. సరూర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వెంకటేశ్వర కాలనీ, మండల కార్యాలయం, చెరుకుతోట కాలనీ, హుడా కాలనీ, దస్‌లైన్, పోచమ్మ బాగ్, కుమ్మరి బస్తీ పరిసర ప్రాంతాలు. చిత్ర లేఅవుట్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 : 30 నుంచి 11: 30 గంటల వరకు సీతారామపురం, సరస్వతీ నగర్, ఆనంద్ నగర్, అంబేద్కర్‌నగర్ పరిసర ప్రాంతాలు. కమలనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుంచి 1:30 గంటల వరకు సరస్వతి నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, కమల నగర్, వివేకానంద నగర్, క్రిష్ణా నగర్ పరిసర ప్రాంతాలు. నేతాజీనగర్ ఫీడర్ పరిధిలో నేతాజీ నగర్, త్యాగరాయ నగర్, మతాలక్ష్మీ నగర్, అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాలు.

ఛత్తీస్‌ఘడ్ వాసి అదృశ్యం

సైదాబాద్ : వృద్ధుడు అదృశ్యమైన ఘటన సైదాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై శివశంకర్ కథనం ప్రకారం.. ఛత్తీస్‌ఘడ్, బోర్సీ జిల్లాలోని దీపారాకు చెందిన ఆత్మారామ్ సాహు తన కుటుంబసభ్యులతోపాటు అతని తండ్రి సాహు బసంత్‌రామ్‌తో కలిసి వారం రోజుల క్రితం సైదాబాద్ లక్ష్మిన గర్ కాలనీకి వచ్చాడు. ఆత్మారామ్ సాహు సాయిబాబా ఆలయం సమీపంలో నిర్మిస్తున్న అపార్టుమెంట్‌లో కూలీ పనిచేస్తుండటంతో అక్కడికే కుటుంబ సభ్యులను తీసుకొని వచ్చాడు. అపార్టుమెంట్ వద్దనే నివాసిస్తుండగా, సోమవారం సాహు బసంత్ రామ్ బయటకు వెళ్లాడు. రాత్రి వరకు తిరిగి రాకపోవటంతో ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు గాలించిన ఫలితంలేదు. సెల్‌ఫోన్ లేకపోవటం, నగరానికి కొత్తకావడంతో ఎక్కడకు వెళ్లాడో తెలిక కుటుంబ సభ్యులు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని, ఆచూకీ తెలిసిన వారు సైదాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సైశివశంకర్ తెలిపారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి

మహేందర్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు : బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కొత్తగూడకు చెందిన సామ మహేందర్‌రెడ్డిని నియోజక వర్గం కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో క్రమశిక్షణతో చురుకుగా పని చేస్తే కార్యకర్తలుగా గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీని పటిష్టం చేయడానికి గ్రామగ్రామాన పర్యటించి కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి హామీలు ఇచ్చి నెరవేర్చడంలో విఫలం అయిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదన్నారు. ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదని, మాట తప్పిందని వివరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, సామ సురేందర్‌రెడ్డి, సామ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

సైదాబాద్, ఫిబ్రవరి 4 : క్రీడల్లో రాణించి భవిష్యత్‌కు బంగారుబాటలు వేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మార్షల్ ఆర్ట్స్‌లో ఉత్తమప్రతిభ కబనబర్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. కేవీబీఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన నేషనల్ ఇన్విటేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్‌లో బాలబాలికలు పాల్గొని తమ సత్తా చాటారు. పోటీల్లో మూడు బంగారు , మూడు రజత , నాలుగు కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు పాతనగరంలోని ఫంజేషా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బలాలను కలిశారు.

నోరూరించిన ఫుడ్ ఫెస్టివల్

ఫుడ్‌ఫెస్ట్‌లో తయారు చేసిన వంటకాలను అధ్యాపకులకు రుచి చూపిస్తున్న విద్యార్థులు

మలక్‌పేట, ఫిబ్రవరి 4 : దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసాయి డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్ట్(పాకశాల పండుగ) నోరూరించింది. విద్యార్థులు పోటీపడి రుచికరమైన వంటకాలు తయారుచేశారు. పులిహోర, సర్వపిండి, గారెలు, పూర్ణాలు, భక్ష్యాలు, హైదరాబాద్ దమ్ కా బిర్యానీ, ఎగ్ బిర్యానీ, మటన్ కర్రీ, చికెన్ 65, చికెన్ పకోడి, కెఎఫ్‌సి చికెన్, బొబ్బట్లు, మసాల గారెలు, ఫిష్ ఫ్రై, ఉత్తర భారత వంటకాలైన పాలక్ పన్నీర్, శ్యాండ్‌విచ్, పానీపూరీ, ఫ్రూట్ సాలాడ్, చికెన్ కూర్మా, బ్రెడ్ రోల్స్, బేల్‌పురి, చోలె మసాల, పన్నీరు శవర్మ, పావు బాజీ, దక్షిణ భారత వంటకాలైన ఇడ్లి, దోషా, సాంబారు, ఊతప్పం తదితర వెజ్, నాన్‌వెజ్ వంటకాలను తయారు చేసి అదరహో అనిపించారు. ప్రిన్సిపాల్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలల్లో నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్‌లు విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహనను పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్‌రెడ్డి, శ్రీనివాసాచార్యులు, వెంకటేశ్వర్లు, శోభారాణి, షర్మిళ, సుష్మ, మమత, అపర్ణ పాల్గొన్నారు.

చికెన్ పకోడిని ప్రిన్సిపాల్ దిలీప్‌రెడ్డి, అధ్యాపకులకు అందజేస్తున్న విద్యార్థినులు

రెడ్డి కులస్తులకు క్షమాపణలు చెప్పాలి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 4: రెడ్డి కులంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని ఎల్బీనగర్ రెడ్డి సంఘం, రెడ్డి మహిళా సంఘం నాయకులు హెచ్చరించారు. రెడ్డి కులస్తులపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం ఎల్బీనగర్ రింగ్‌రోడ్డులో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎల్బీనగర్ సీఐ వినోద్‌కుమార్‌కు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ.. కులాలపై చిచ్చు పెట్టే విధంగా మల్లన్న వ్యాఖ్యలు చేశారన్నారు. తమ మనోభావాలను దెబ్బ తీశాయన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నూకల పద్మారెడ్డి, జక్కా గీతారెడ్డి, ముత్యం రెడ్డి, హరీశ్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

ఆయుష్‌కు విద్యావేత్తల బృందం

విద్యావేత్తల బృందం సభ్యులకు ఔషధాల వివరాలు తెలుపుతున్న ఆయుష్ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్

సైదాబాద్ : గడ్డిఅన్నారంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ (సీసీఆర్ ఎఎస్) జాతీయ భారతీయ వైద్య పరంపర (ఆయుష్) సంస్థను మంగళవారం పీహెచ్‌డీ ప్రోగాం అనుబంధం కోసం విద్యావేత్తల బృందం సందర్శించింది. ద్రవ్యగుణ, మౌలిక సిద్ధాంత విభాగాల్లో పీహెచ్‌డీ(ఆయుర్వేద) కార్యక్రమానికి అనుబంధంగా రాజస్థాన్, జోధ్‌పూర్‌లోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాజస్థాన్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దేవంద్ర సింగ్ చాహర్, డాక్టర్ రాకేశ్‌కుమార్‌శర్మ నేతృత్వంలో బృందం పత్రినిధులు సంస్థను సందర్శించారు. ఆయూష్ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ సంస్థ పురోగతి, కార్యకలాపాలు, సాధించిన విజయాలను ప్రదర్శించి, వాటిపై విద్యావేత్తల బృందానికి వివరించారు. బృందం ప్రతినిధులు సంస్థలోని హెరిటెజ్ మ్యూజియం, లైబ్రరీ, ఔషధ మొక్కల ప్రదర్శన తిలకించారు.

గురుకులాల్లోప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 4: తెలంగాణ సాంఘిక గురుకులాల్లో బీసీ, ట్రైబల్ గురుకులాల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నామని మహీంద్రహిల్స్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శీలం సునీత మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుంచి 9 వరకు ఖాళీగా ఉన్నాయని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టీజీటీడబ్ల్యూఆర్ ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈ 8వ తరగతి, మల్కాజ్‌గిరిలో 6వ తతరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేయు చివరి తేదీ ఈ నెల 6వ తేదీ వరకు ఉందని, పరీక్షలు ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు కులం, ఆదాయం సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు నంబర్, బర్త్ సర్టిఫికెట్, ఒక ఫొటో అవసరమని పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'విదేశీ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం'

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 4: ఓయూలో చదువుతున్న విదేశీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఓయూ అధికారులు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి ఓయూ ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ (ఓఐఏ)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులతో అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి, ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటి నుంచి ప్రతీ నెలా నాలుగో శనివారం విద్యార్థులతో సమావేశం నిర్వహించి, సమస్యలను తెలుసుకుంటామని అధికారులు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులే సమావేశం ఏర్పాటు చేయడం పట్ల విదేశీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ, జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ శ్రీలత, డాక్టర్ ఎంఏ హమీద్ పాల్గొన్నారు.

ఎందుకు వెనక్కి తగ్గారో మాదిగ జాతికి తెలపాలి

'లక్ష డప్పులు, వేల గొంతులు' సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమానికి మద్దతుగా మూసారాంబాగ్ శాలివాహననగర్‌లో డప్పుల దరువులతో సన్నాహక ర్యాలీలు నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసురావు మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, దళితుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్

మలక్‌పేట : అన్నిరాష్ట్రాల కంటే ముందుగా ఎస్సీ వర్గీకరణను చేపడతామని ఆగస్టు ఒకటిన సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించి ఆరునెలలు గడుస్తున్నా వర్గీకరణపై ముందుకు సాగకపోవటం బాధాకరమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు దాసురావు మాదిగ అన్నారు. వర్గీకరణ అమలుకు నెల 7న ఎల్బీ స్టేడియం నుంచి నెక్లెస్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు పద్మశ్రీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నిర్వహించతలపెట్టిన 'లక్ష డప్పులు, వేల గొంతులు' సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమానికి మద్దతుగా మంగళవారం మూసారాంబాగ్ శాలివాహన నగర్‌లోని బస్తీల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య నాయకత్వంలో డప్పుల దరువులతో సన్నాహక ర్యాలీలు నిర్వహించారు. దాసురావు మాట్లాడుతూ.. 2024 ఆగస్టు 1న దేశ సర్వోన్నత న్యాయస్థానం వర్గీకరణ చేసుకునే సంపూర్ణ అధికారం రాష్ట్రాలకే ఉందని ఇచ్చిన తీర్పుతో పంజాబ్, హర్యానా రాష్ట్రాలు వర్గీకరణ చేపట్టగా, అందరికన్నా ముందుగా చేస్తానన్న ముఖ్యమంత్రి ఎందుకు వెనక్కి తగ్గారో మాదిగ జాతికి తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. మాల మంత్రులు, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి వర్గీకరణను పక్కకు పెట్టారన్నారు. వర్గీకరణ ద్వారానే మాదిగ ఉపకులాల అభివృద్ధి సాధ్యమని, 30 ఏండ్ల పోరాటం మాదిగ జాతి ఔన్నత్యానికి ప్రతీకగా 'లక్ష డప్పులు, వేల గొంతులు' సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా సీఎం ఎస్సీ వర్గీకరణను రాష్ట్రం లో చేపట్టాలన్నారు. వర్గీకరణను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలుచేయటం ద్వారా రిజర్వేషన్ల ఫలాలు మాదిగ బిడ్డలకు అందుతాయని, మాదిగ జాతి బ్రతికున్నంత వరకు సీఎంకు అండగా ఉంటుందన్నారు. 75 ఏండ్లుగా ఏకపక్షంగా ఎస్సీ రిజర్వేషన్లలో వారి జానాభాను మించి రిజర్వేషన్ల ఫలాలు పొంది అన్నిరంగాల్లో ఎదిగిన మాలలు, ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్నారన్నారు. వర్గీకరణ ద్వారానే మాదిగల జీవితాల్లో వెలుగులు నిండుతాయని పేర్కొన్నారు. దళితుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మైలపాక రాంచందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంటా సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు బట్టు రామకృష్ణ, సూరారం జలంధర్, బకరం యాదగిరి, కె.రమేశ్, అజయ్‌కుమార్, ఎం.సంపత్, మోజెస్, జగదీశ్ పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

కందుకూరు : చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బండారి కరుణాకర్ మాదిగ తెలిపారు. ఈ నెల 7న ట్యాంక్‌బండ్ వద్ద లక్షల డప్పులు, వెయ్యి గొంతుకలు జాతరను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ గ్రామాల్లో పర్యటించిన అనంతరం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ.. జాతరలో రమేశ్ కుమార్ మాదిగ, మంద కృష్ణ మాదిగ పాల్గొంటున్నట్లు తెలిపారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. కార్యక్రమంలో మంద అంతయ్య మాదిగ, శ్రీను మాదిగ, రాములు మాదిగ, నవదీప్ మాదిగ, క్రాంతికుమార్ మాదిగ, భిక్షపతి మాదిగ పాల్గొన్నారు.

కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న కరుణాకర్ మాదిగ

మాలసంఘాల నాయకుల అక్రమ అరెస్టు

మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని చెర్కుతోట కాలనీలో మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

బాలాపూర్‌లో గుండె నాగార్జునను అరెస్టు చేసిన బాలాపూర్ పోలీసులు

సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్ద నినాదాలు చేస్తున్న మాల సంఘా నాయకులు బేర బాలకిషన్, నరేశ్

బడంగ్‌పేట, ఫిబ్రవరి 4 : బీజేపీ, కాంగ్రెస్ మాలలను అణచి వేయడానికి కుట్రలు చేస్తే ఆ పార్టీలను భూస్థాపితం చేస్తామని మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఏక సభ్య కమిషన్ రిపోర్టును క్యాబినెట్‌లో చర్చించనున్న నేపథ్యంలో మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా ఉన్న మాల సంఘాల నాయకులను పోలీసులు మంగళవారం అర్ధరాత్రి నుంచే అరెస్టులు చేయడాన్ని ఆయన ఖండించారు. సరూర్‌నగర్‌లోని తన నివాసంలో నిద్రిస్తున్న సమయంలో పోలీసులు ఇంట్లోకి వచ్చి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కందుకూరు, మహేశ్వరం, తుక్కుగూడ, జల్‌పల్లి, బాలాపూర్‌లో మాలలను అరెస్టు చేశారు. బాలాపూర్‌లో నివాసం ఉంటున్న గుండె నాగార్జునను బాలాపూర్ పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. మాలలపై ఎందుకు వివక్ష చూపిస్తున్నారని మండి పడ్డారు. ఎస్సీల వర్గీకరణను ఆర్టికల్ 341 ప్రకారం చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగానికి లోబడి వర్గీకరణ చేయాలన్నారు. చట్టాలను గౌరవించకుండా ఏకపక్షంగా కేంద్రం తీర్పు ఇప్పిస్తే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ రిపోర్టు పై చర్చించడం చట్ట విరుద్ధం అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ కులాలు, మతాల మధ్యన చిచ్చు పెడుతున్నాయన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా వర్గీకరణ చేయకుండా బీజేపీ ఆలోచన మేరకు చేసినట్లు ఉందన్నారు. మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తగా అరెస్టు చేసిన మాల సంఘాల నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తామన్నారు.

ఎల్బీనగర్, ఫిబ్రవరి 4 : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అంశంపై మంగళవారం చర్చించనున్న నేపథ్యంలో మాలసంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మాల సంఘాల రాష్ట్ర నాయకులు కొంగర నర్సింహారావు, గద్ద శ్రీనివాస్, నాగమల్ల భిక్షపతి, కాశీనాథ్, పలువురు నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో తెలంగాణ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్, కర్మన్‌ఘాట్ మాల సంఘం నాయకులు ఎం. నరేశ్, పలువురు నాయకులను ఉదయాన్నే అదుపులోకి తీసుకున్నారు. హయత్‌నగర్ పీఎస్ పరిధిలోనూ మాల సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుని వ్యక్తిగత పూచీకత్తుపై వదిలేశారు.

ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్న మాల సంఘాల రాష్ట్ర నాయకులు కొంగర నర్సింహారావు, నాగమల్ల భిక్షపతి, కాశీనాథ్

దళితుల ఐక్యతను దెబ్బ తీసే విధంగా సీఎం ప్రవర్తన

ఆర్కేపురం, ఫిబ్రవరి 4 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాల సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి దళితుల ఐక్యతను దెబ్బతీసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రవర్తిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ అన్నారు. మంగళవారం ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ కేబినేట్ సబ్ కమిటీ చర్చిస్తున్న సందర్భంగా సరూర్‌నగర్ డివిజన్‌లోని బాలకిషన్‌ను సరూర్‌నగర్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్లను ఎత్తేసేందుకు ఎస్సీలలో మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టి తమాషా చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేత నైతే సుప్రీం కోర్ట్ చూచించిన తీరుగా ఎంపరికల్ డేటా తీసిన తర్వాత జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ అమలు చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు తెచ్చి చట్టం చేయాలని తెలిపారు. నిర్బంధాలతో ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

IN THE COURT OF THE HONBLE III ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B.NAGAR
I.A NO. 265 OF 2023
IN
L.G.O.P. No. 53 OF 2018
Between:
Pratap Reddy and others ...Petitioner / Applicants
AND
Smt. Jayaben and others ...Respondents / Respondents
Kalamma And Others ...Respondents / Proposed Respondents No. 34 to 46
NOTICE
To
46. R.Venkatesham, S/o. Ananthaiah, R/o. H.No. 5-78, Gurramguda Village, Balapur Mandal, Ranga Reddy District.
47. M.Ankulu Goud, S/o M.Venkateshwarulu, R/o. H.No. 9-34/3, Shivanarayanapuram Colony, Badangpet, Balapur Mandal, Ranga Reddy District-500 058.
48. M.Nagi Reddy, S/o. M.Guruvareddy, R/o. H.No. 8-8-245, P.No. 59\B, Greenpark Colony, Road No. 9, Karmanghat, Saroornagar Mandal, Ranga Reddy District-500 035.
49. N.Srinivas, S/o. N.Roshaiah, R/o. H.No. 3-33, Shiva Sai Nagar, Meerpet Village, Balapur Mandal, Ranga Reddy District-500 097.
50. Bowenpally Tambathri Lakshmi Narasimha Rao, S/o. Bowenpally Krupakar Rao, H.No. 10-6-53, Khammam Village and Mandal, Kammam District.
51. B.Shravanthi, D/o. B.Ravinder Reddy, W/o. N.Krishna Kumar Reddy, R/o. H.No. 2-77, Thommidirekula Village, Keshampet Mandal, Rangareddy District.
52. Amgothu Venkata Balamma, W/o. Late Amgothu Srinivasulu Naik, R/o. H.No.16-768/B, Sitarampuram Tanda, Pidugurulla, Guntur District / Andhra Pradesh-522 413.
53. Bandyala Pavani, W/o. Bandya!a Mukunda Reddy, R/o. H.No. 6-7, Peddarevally Village, Balanagar Mandal, Mahabubnagar District-509 408.
54. T.Kiran Kumar, S/o. Late T.Venkatesham, R/o. H.No. 5-1-182, Plot No. 79, Padmavati Nagar, Saheb Nagar, Vanasthalipuram, Sangareddy District.
55. A.Bhaskar Reddy, S/o. Narasimha Reddy, R/o. H.No. 5-38, Gurramguda Village, Balapur Mandal, Rangareddy District-501510.
56. A.Satish Kumar, S/o. Balraju, R/o. Plot No. 42, Shri Sai Nilayam, Saraswati Nagar Colony, Chintalkunta Check Post, LB Nagar, Ranga Reddy District-500 074.
Please take notice that the above Application filed by the applicants for we filed the present case against the respondent to declared as Land Grabbers and evict them from the schedule property and to punish them and put the applicant in to the vacate peaceful possession of the schedule property and filed the said Interim application to impaled the Respondent No. 46 to 56 in the main case. The said I.A.No. 265/2023 is posted for your appearance on 25-02-2025 at 10.30 A.M. If any persons do not appear in person or through their counsel on the said date, the IA will be heard and determined in your absence.
(BY THE ORDER OF THE COURT)
BOYENI SRINIVAS, P.BUCHIBABU, Advocates
O/o. H.No. 9-1-43/53/17/C, Prashanth Nagar, Langar House, Hyderabad, 9848797792.

రథసప్తమి వేడుకలు

సైదాబాద్, ఫిబ్రవరి 4 : మాదన్నపేట మార్కెట్‌లోని గోశాల 4వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం గోశాలలో రథసప్తమి సందర్భంగా సూర్యభగవానుడికి పూజలు చేశారు. కార్యక్రమంలో మాదన్నపేట మార్కెట్ గోశాల కమిటీ చైర్మన్ సహదేవ్‌యాదవ్, అధ్యక్షుడు ఉగాది మహేశ్, కొత్త కాపు రవీందర్ రెడ్డి, దాసరి శ్యామ్, శ్రీకాంత్ రెడ్డి, వినోద్ గౌడ్, తంగిళ్ల సుధీర్, వరుణ్ పాల్గొన్నారు. - సైదాబాద్

లచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు

వనస్థలిపురం, ఫిబ్రవరి 4 : బీఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తల ఆధ్వర్యంలో లచ్చిరెడ్డి నివాసం వద్ద జరిగాయి. సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తనకు అండగా ఉన్న డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటానని కార్పొరేటర్ అన్నారు. ప్రజల సహకారంతో నాలుగేండ్లు విజయవంతంగా పని చేశామన్నారు.